
# మమ్మీ! నేనెప్పుడు పెద్దౌతాను..!!

ఎం. వెంకటేశ్వర రావు




**ఐదేళ్ల కూతురు 'తృప్తి' నెత్తుకుని సాయంత్రం బజార్నించి వస్తున్న రాఘవను, మధ్యలో బ్యాంకు మేనేజరు లక్ష్మణరావు టీకి పిలవడంతో ఆయనింటికి వెళ్లక తప్పలేదు.**

చల్లగాలికి డాబామీద కూర్చున్నారిద్దరూ. కాలక్షేపానికి దొరికిన రాఘవను లోకాభిరామాయణంతో ముంచెత్తుతున్నాడు లక్ష్మణరావు. డాబామీద లక్ష్మణరావు కొడుకు హరీష్ గాలిపటాన్ని ఎగరేస్తున్నాడు.

తండ్రి ఒళ్లో కూర్చున్న తృప్తి, తదేకంగా హరీష్ ఎగరేస్తున్న గాలిపటాన్నే చూస్తోంది. గాలిపటం ఆకాశంలోకి లేచింది.

రెప్ప వాల్చకుండా దాన్నే చూస్తున్న తృప్తి తండ్రినేదో అడిగింది. మేనేజరు మాటలమధ్య రాఘవ పట్టించుకోలేదు.

పది నిముషాల తర్వాత ఇంటికొస్తుంటే, "డాడీ! కైట్ ఎలా పైకెళ్లింది?" తండ్రి నడిగింది తృప్తి.

"గాలిలో వెళ్లింది."

"ఎలా?!?"

"బరువు లేదు కదా! అందుకని."

"మరెందుకది కింద పళ్లేదు?"

"దానికి దారం కట్టుందిగా!"

"దాలం కడితే కింద పడదా?"

"మనం దారం వదిలేస్తే, కింద పడుతుంది."

## మాధురి చేస్తున్న పని సబబేనా?



'గజ్‌గామిని' చిత్రాన్ని మాధురి ఒప్పుకున్నప్పటి నుంచి కొందరు అది సబబేనా, కాదా అని ఓ, ఇదైపోతున్నార్ట! ఎనభై నాలుగేళ్ల హుస్సేన్ కేవలం తన అభిమాని అయ్యాడన్న ఒకే ఒక్క కారణం మీద చిత్రాన్ని ఒప్పుకునుంటే అది పెద్ద తప్పని వాళ్ల అభిప్రాయం. మాధురిని ఈ విషయం అడిగితే, "అదిచాలా మంచి చిత్రం. అంత పెద్ద కళాకారుడు దర్శకత్వం వహిస్తున్నారు. తక్కిన మామూలు చిత్రాలకన్నా ఎంతో విభిన్నచిత్రం. ప్రారంభం, క్లయిమాక్స్, ప్లాట్లు లేని కొత్త చిత్రం. చిత్రంలో అందరూ కూడా చక్కని ఆణిముత్యాల్లాంటి నటీనటులున్నారు. బాక్సాఫీసు హిట్ కాలేదనుకోండి, అదో గొప్ప చిత్రంగా అందరికీ గుర్తుండిపోతుంది. హిట్టయిందనుకోండి, ఇక వేరే చెప్పుకునేదేముంటుంది?" అంటూంది మాధురి. మరి అంత రిస్కెందుకో?

ఎం.ఏ.

"మలి ... ఆశాకంలో దానికి బయుమెయ్యదూ?" కళ్లు పెద్దవి చేస్తూ అడిగింది.

"ఆశాకం కాదు, ఆకాశం అనాలి!"

"ఆఁ ... ఆశాకం!" అంది మళ్లీ.

"అది కిందికి దిగినప్పుడు భయమేస్తోందో, లేదో అడిగి చెప్తా!" అన్నాడు రాఘవ.

"ఎప్పులొస్తుంది?"

"మళ్లీ రేపు సాయంత్రం ... ఇప్పుడు చీకటి పడ్డదిగా!" అన్నాడు ఇంట్లోకెళ్తూ.

● ● ●

మర్నాడు సాయంత్రం రాఘవ బ్యాంకునుండి రావటం లేటయింది.

తృప్తి గేటు దగ్గర తండ్రికోసం ఎదురుచూడసాగింది.

"తృప్తీ! అక్కడేం చేస్తున్నావు?" అంది తల్లి వసంత.

తృప్తి మాట్లాడలేదు. చూపులన్నీ రోడ్డుమీదే ఉన్నాయి. గేటు గడియపెట్టి తృప్తిని లోపలికి తీసుకొస్తుంటే రానని మరాం చేసింది. ఎంత అడిగినా ఏమిటో చెప్పదు.

కాసేపటికి ఇంటికొచ్చిన తండ్రి కాళ్లకు చుట్టుకుపోయిన తృప్తి "డాడీ! మనం ...ఆ అంకుల్ వాళ్లింటికెళ్దాం!" అంది.

"ఏ... అంకుల్?" అన్నాడు సడెన్‌గా అర్థంగాక.

"నిన్న మనమెళ్లామే .... ఆ అంకుల్!"

"ఎందుకిప్పుడు?"

"అయ్యో! అయ్యో!" అని అరచేత్తో నుదుటిమీద కొట్టుకుని, "మీకేదీ గుర్తుండదు!"

"ఏమిటో చెప్పరా!" అన్నాడు కూతుర్నెత్తుకుని.

"మలీ .... నిన్న కైట్ కిందికి దిగినప్పుడు అడిగి చెప్తా నన్నాలుగా!"

టీతో వచ్చిన వసంత "కైట్ నడగటమేమిటండీ?" అంది.

"ఓఁ... అదా! సరే, వెళ్దాం, దిగు!" అని కూతుర్ని దింపి, టీ తాగుతూ భార్యకి విషయం చెప్పాడు నవ్వుతూ.

"కైట్ ఎంత పైకెళ్లినా దానికి భయమెయ్యదు, తృప్తీ!" అంది వసంత.

"నీకేం తెలీదు! నిన్న నువ్వు అంకులింటికి రాలేదుగా! నువ్వు కైట్ చూళ్లేదు!"

"మీ తండ్రీ కూతుళ్ల విషయం మధ్య నాకెందుకు?" అంటూ లోపలికెళ్లింది వసంత.

డిపార్ట్‌మెంట్ ఎగ్జామ్స్‌కి ప్రిపేరవుతున్న రాఘవ బుక్స్ తీసుకుని, కూతురితో డాబామీదకెళ్లాడు.

తృప్తి కళ్లు ఆకాశంలో వెదకసాగాయి.

"ఆఁ ... అదుగో, డాడీ! కైట్!" అంది ఆనందంగా.

ఆకాశంలో ఎగురుతున్న గాలిపటాన్ని చూసిన రాఘవ - "ఆఁ ... ఇటే వస్తోంది! అడగనా!

అడగనా!" అంటూ కైట్‌తో మాట్లాడుతున్నట్లు మాట్లాడి.

"దానికి భయమే లేదుట, తృప్తీ!" అన్నాడు.

అంతలో ఓ ఎయిరోప్లేన్ అటువైపునుండి వెళ్లటం చూసిన తృప్తి, "మలి ... ఆ ఏలోప్లేన్‌కి బయుముండదా?" అడిగింది.

"ఊహుఁ."

"అందులో ఉండే అబ్బాయిలకీ?"

"ఉండదు."

"ఏమిటి భయం అంటోంది?" అడిగింది పైకొచ్చిన వసంత.

"దీన్ని కాసేపు కిందికి తీసుకెళ్లు వసూ! నన్ను ప్రశ్నలతో తినేస్తోంది! రేపే పుస్తకం తిరిగిచ్చేయ్యాలి!" అన్నాడు పుస్తకం తెరుస్తూ రాఘవ.

"ఇలా రా, తృప్తీ!" అని కూతుర్ని డాబామీద ఓ మూలకు తీసుకెళ్లింది.

"మమ్మీ! మనమూ ఆశాకంలో కెళ్లొచ్చా?" అంది కళ్లు తిప్పుతూ.

"ఆఁ ... వెళ్లొచ్చే!" అంది కూతుర్లానే కళ్లు తిప్పుతూ.

"అయితే, ఈ దాలం నాకు కట్టు! నేను కైట్‌లా పైకెగుల్తా!" అంది తన చేతిలో వున్న దారపు ఉండ తల్లికిస్తూ.

"ఏమిటీ, నువ్వెగుర్తావా?"

"దాలం కట్టు మమ్మీ!"

"ఎట్లా ఎగుర్తావే! కింద పడ్తావు!"

గాలిపటానికి దారం కడితే ఎగురుతోంది కాబట్టి తనూ దారం కట్టుకుని ఎగరాలన్న కూతురి ఆలోచన అర్థమైన వసంతకు కూతురికి ఎలా అర్థమయ్యేలా చెప్పాలన్నదే అర్థం కాలేదు.

"దాలం కట్టమ్మా!" గీపెట్టసాగింది తృప్తి.

దారం తృప్తి నడుముకు కట్టి, "ఇఁ... పైకి లే!" అంది.

తృప్తి కాళ్లు పైకి లేపాలని ప్రయత్నించింది. రెండుసార్లు ట్రై చేసి కిందపడింది. వసంతకి నవ్వాగటంలేదు. తృప్తి ఏడుపందుకుంది.

ఏడుస్తున్న తృప్తికి సడెన్‌గా ఏదో ఆలోచన వచ్చి, ఏడుపు ఆపి లేచి నుంచుని, "ఇక్కడ నుంచోబెట్టు, ఎగులుతా!" అంది డాబా పిట్టగోడ చూపుతూ.

వసంత కేం చెయ్యాలో తోచలేదు.

తృప్తిని పిట్టగోడమీద నుంచోపెట్టి, తన రెండు చేతులమీదా బోర్లా పడుకోబెట్టుకుని, "బయ్!" మంటూ విమానంలా శబ్దం చేస్తూ రాఘవ ఉన్నచోటుకు తీసుకెళ్లింది.

"నువ్వు పట్టుకోవద్దు! వదులు!" అంటూ కాళ్లూ చేతులూ విదిలించుకుంటూ కిందికి దిగింది తృప్తి.

వసంతలో సహనం నశించి, పుస్తకం చూస్తున్న రాఘవతో, "మీ కూతురు గాలిపటంలా ఎగురుతుందట! ఎగిరించండి! నాకు ఇంట్లో పనుంది!" అని వెళ్లింది.

తృప్తి తండ్రి దగ్గర మళ్లీ గీపెట్టసాగింది.

పిట్టగోడమీద నుంచుని దారం కట్టుకుని ఎవరూ పట్టుకోకుండా అవతలివేపు ఎగురుత్తానంటుంది. రాఘవ ఎన్నిరకాలుగా చెప్పినా, చేసి చూపినా తృప్తిని తృప్తిపరచలేకపోయాడు. చివరికి విసుగుపుట్టి ఒక్కటిచ్చాడు వీపుమీద. అంతే! తృప్తి ఏడుపు తారాస్థాయికి చేరింది.

ఏడుస్తూ కిందికి దిగిన కూతురిని చూసిన వసంతకి విషయం అర్థమైంది. తృప్తిని ఎత్తుకుని సముదాయించి, అన్నం పెట్టి, నిద్రబుచ్చేసరికి తాతలు దిగొచ్చారు.

రాత్రి భోజనాలయ్యాక రాఘవ ముందు గదిలో పుస్తకాలు ముందేసుకుని కూర్చున్నాడు.

వసంత బెడ్రూమ్లో డ్రాయింగ్ షీట్మీద ఏదో స్కెచ్ చేయసాగింది.

● ● ●

మర్నాడు ఉదయం రాఘవ నిద్ర లేచేసరికి తల్లీ, కూతుళ్లు నవ్వుతూ మాట్లాడుకోవటం చూసి వెనకగా వెళ్లి నుంచున్నాడు.

రాత్రి వసంత స్కెచ్ చేసిన చిత్రాన్ని తృప్తికి చూపుతుంటే, కళ్లింతవి చేసుకుని చూస్తోంది.

"మమ్మీ చూశావా ... ఆకాశంలో కైట్లా ఎలా పైకెగురుతోందో!" అంది వసంత.

"ఆఁ ..." ఆశ్చర్యంగా చూస్తోంది తృప్తి.

"మమ్మీకి చూశావా ఎలా రెక్కలున్నాయో!"

"లేవుగా!" అంది తల్లి వీపు తడుముతూ.

"ఇప్పుడుండవులే! రాత్రికి నువ్వు పడుకున్నాక వస్తాయి. అందుకే మమ్మీ ఆకాశంలో ఝుమ్మని ఎగిరెళ్లింది!"

"మరి ... దారం?"

"ఇదిగో ... ఇక్కడ చూడు! మమ్మీకి దారం కట్టి నువ్వూ, డాడీ పట్టుకున్నారుగా!" అంది స్కెచ్లో చూపుతూ.

"అహ్హహ్హా....!" చప్పట్లు కొట్టి నవ్వుతూ, "మరి నాకు రెక్కలు ఎప్పుడొస్తాయి?"

"నువ్వూ మమ్మీ అంత పెద్దవ్వాలి!"

వింటున్న రాఘవకు నవ్వాగలేదు.

"మరి డాడీ ఎగుల్తాలా?"

"ఛీ! డాడీ ఎక్కడైనా ఎగుర్తారా! డాడీ అబ్బాయి ... ఆడవాళ్లే ఎగుర్తారు!" అంది వసంత కూతురికి రహస్యం చెప్పినట్టు.

"నేను పెద్దయ్యాక మనిద్దలం ఎగుల్దామా?"

"అలానే!"

"మరి నేనెప్పుడు పెద్దౌతాను?"

"నువ్వు పెద్దయ్యాక నే చెప్తాగా నీకు!"

"డాడీకి చెప్పకు!" అంది తల్లి చెవిలో సీక్రెట్ చెప్పినట్టు.

"అలానే ... నువ్వు పెద్దయ్యేవరకూ నేనూ ఎగరనులే!" అంది కూతురు చెప్పిన స్థాయిలోనే.

సరేనని తలాడిస్తున్న తృప్తితో, "మరింకెప్పుడైనా డాడీని కైట్లా ఎగిరించమని విసిగిస్తావా?"

"ఊహుఁ" అని వెనక్కి తిరిగిన తృప్తికి తండ్రి కనిపించడంతో, "మమ్మీ! డాడీ...!" అంది పక్కకి జరుగుతూ.

"చిన్న విషయాన్ని ఇంత వివరంగా, మృదువుగా చెప్పటం నా వల్ల కాదు, వసంతా!" అన్నాడు రాఘవ.

"ఇందులో ఏముంది చెప్పండి! మీరు బయటకెళ్లి అనేక ఆలోచనలతో ఇంటికొస్తే పిల్లలడిగే అర్థం పర్థం లేని ప్రశ్నలకి విసుగు రావడం సహజం. అయినా వాళ్లడిగే 'ఎందుకు? ఏమిటి?' ప్రశ్నలకి వాళ్లకర్థమయ్యే రీతిలో జవాబులు చెప్పకపోతే, ఇలాంటి ప్రశ్నలు వాళ్ల చిన్న మెదుడలో అంకురిస్తూనే ఉంటాయి. ఒక్కసారి జవాబు దొరికితే మళ్లీ దాని ఊసెత్తరు!" అంది వసంత.

"అందుకే మదర్ ఈజ్ ఎ ఫస్ట్ టీచర్ టు ది చైల్డ్ అన్నారు!" అంటూ ప్రశంసగా చూస్తున్న రాఘవతో -

"వెళ్లి బ్రష్ చేసుకురండి, కాఫీ ఇస్తాను!" అంది వసంత లోపలకెళ్తూ. ■



# అమాయకత్వం నిండిన హీరోయిన్

"మీరు నేను చెబితే నమ్మరు కాని, మొదట్లో మనీషాకోయిరాలా ఫోటోలు చూసి నాకు ఏ మాత్రం స్పందన కలగలేదు. ఏమిటో ఆ టోపీ, ఆమె వేషధారణా, పూర్తిగా నేపాలీలా ఆమె కనబడటం-ఇవన్నీ నాకెందుకో నచ్చలేదు. కొన్నాళ్ల తరువాత నా స్నేహితురాలు మీనా అయ్యర్ నన్ను మనీషాకోయిరాలాను కలవాల్సిందేనని బలవంతపెట్టింది. ఎంతో కష్టంమీద వారం తరువాత అప్పాయింట్మెంట్ ఇచ్చాను. నిజానికి ఆమెను చూసిన క్షణంలోకాని నేనెంత పొరపాటు నిర్ణయానికొచ్చానో అర్థం కాలేదు. అంత అమాయకత్వం మూర్తీభవించిన ఆడపిల్లను అంతకు ముందెప్పుడూ చూళ్లేదు నేను. చివరికి నా చిత్రం 'సౌదాగర్'లో ఆమె హీరోయిన్ అయింది. ప్రస్తుతం మనీష ఎంత గొప్ప స్టారో అందరికీ తెలుసు. అయినా నన్ను కలిసినప్పుడల్లా "సుభాష్జీ, ఇవాళ నేనిలా వున్నానంటే మీరే కారణం!" అంటూంటుంది ఎంతో నిజాయితీగా కృతజ్ఞతలు చెబుతూ. ఆ గర్వం లేని మనిషి అంటే నాకెంతో ఇష్టం!" అంటున్నాడు ప్రముఖదర్శకుడు సుభాష్ ఘయ్.

ఎం.వి.